ఎన్నికల విధులు సమర్థవంతంగా నిర్వహించాలి

ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ వీపీ గౌతమ్

మామిళ్లగూడెం, మే 3 : ఎన్నికల నోడల్ అధికారులు తమకు కేటాయించిన విధులను సమర్థవంతంగా నిర్వహించాలని ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ వీపీ గౌతమ్ సూచించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ఎన్నికల నోడల్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల విధులు అత్యంత జాగ్రత్తగా చేపట్టాలని, వందకు వందశాతం సక్సెస్ చేయాలని తెలిపారు. గైర్హాజరు సిబ్బంది విషయమై నివేదిక సమర్పించాలన్నారు. ఎన్నికల సామగ్రి ఎంతవరకు సమకూరినది, ఇంకా రావాల్సిన సామగ్రి విషయమై చర్యలు తీసుకోవాలన్నారు. వాహనాలకు జీపీఎస్ ఏర్పాటు పూర్తి చేయాలన్నారు. కంట్రోల్ రూం నుంచి బస్సుల రాకపోకలపై పర్యవేక్షణ చేయాలన్నారు. సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. సత్యప్రసాద్, ఖమ్మం నగరపాలక సంస్థ కమిషనర్ ఆదర్శ్ సురభి, శిక్షణా సహాయ కలెక్టర్ మిర్నల్ శ్రేష్ఠ, జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్, అదనపు డీసీపీ ప్రసాదరావు, జిల్లా రెవెన్యూ అధికారి ఎం. రాజేశ్వరి, ఆర్డీవోలు జి.గణేష్, ఎల్. రాజేందర్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

'నిబంధనలు తప్పనిసరి'

భారత ఎన్నికల కమిషన్ జారీ చేసిన నిబంధనల ప్రకారం పకడ్బందీగా పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ విధులు నిర్వహించాలని, అందుకు పూర్తిగా సన్నద్ధం కావాలని ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ వీపీ గౌతమ్ అధికారులకు సూచించారు. శుక్రవారం రిటర్నింగ్ అధికారి, స్థానిక ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల, ఎస్ఆర్ అండ్ బీజీఎన్ఆర్ ప్రభుత్వ కళాశాలలో పోలింగ్ అధికారులకు ఏర్పాటు చేసిన శిక్షణా కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మే 13వ తేదీన జరిగే పోలింగ్‌ను విజయవంతం చేసేందుకు సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలన్నారు. పోలింగ్ అధికారులు ఉదయం మాక్ పోలింగ్ నిర్వహించాలని, పోలింగ్ ఏజెంట్లు రానిపక్షంలో 15 నిమిషాలు వేచి చూసి తర్వాత మాక్ పోలింగ్ నిర్వహించాలని, పోలింగ్ రోజు ప్రతి రెండు గంటలకు పోలింగ్ కేంద్రంలో నమోదవుతున్న పోలింగ్‌శాతం వివరాలను అందజేయాలని సూచించారు. కార్యక్రమంలో శిక్షణ నోడల్ అధికారి, జిల్లా వ్యవసాయ అధికారి విజయనిర్మల, తహసీల్దార్లు, మాస్టర్ ట్రైనర్లు, అధికారులు పాల్గొన్నారు.

మొదటి దశ ర్యాండమైజేషన్ పూర్తి

లోకసభ ఎన్నికల పోలింగ్ కోసం అవసరమైన అదనపు ఈవీఎం యంత్రాల మొదటి దశ ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేసినట్లు ఖమ్మం పార్లమెంటు రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ వీపీ గౌతమ్ తెలిపారు. శుక్రవారం ఖమ్మం పార్లమెంటు ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో ఏఆర్ఓలు, పోటీ అభ్యర్థులు, రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో అదనపు ఈవీఎం యంత్రాల మొదటి దశ ర్యాండమైజేషన్ ప్రక్రియ చేపట్టారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో 35 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నందున 3 బ్యాలెట్ యూనిట్లు అవసరం అవుతున్నాయని, భారత ఎన్నికల కమిషన్ 2,200 బ్యాలెట్ యూనిట్లను జిల్లాకు అదనంగా కేటాయించిందని, జిల్లాలో ఉన్న వైరా సెగ్మెంట్ బ్యాలెట్ యూనిట్లు, మిగులు బ్యాలెట్ యూనిట్లు కలిపి మొత్తం 3,941 బ్యాలెట్ యూనిట్ల మొదటి దశ ర్యాండమైజేషన్ పూర్తి చేశామని తెలిపారు. ఈ నెల 5,6 తేదీల్లో ఈవీఎంల కమిషనింగ్ చేపట్టనున్నట్లు, కమిషనింగ్ ప్రక్రియకు ఏజెంట్లను పంపాలన్నారు. శుక్రవారం నుంచి పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ చేపట్టినట్లు, ఇట్టి విషయమై ఏజెంట్లను పంపాలన్నారు. కార్యక్రమంలో ఏఆర్ఓలు బి.సత్యప్రసాద్, ఆదర్శ్‌సురభి, ఎం.రాజేశ్వరి, జి.గణేష్, ఎల్.రాజేందర్, పోటీ అభ్యర్థులు, వివిధ పార్టీల ప్రతినిధులు, ఎన్నికల తహసీల్దార్ రాంబాబు, ఈడీఎం దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ వీపీ గౌతమ్

కృష్ణలహరిని సత్కరిస్తున్న కలెక్టర్ గౌతమ్

గురుకులం విద్యార్థినికి అభినందన

పెనుబల్లి, మే 3: ఈ నెల 30న విడుదలైన ఎస్సెస్సీ ఫలితాల్లో మండలంలోని లంకపల్లి గ్రామంలోని మహాత్మా జ్యోతిబాపూలే బాలికల గురుకుల పాఠశాల విద్యార్థిని తిరుమలశెట్టి కృష్ణలహరి 10/10 జీపీఏ సాధించింది. ఉత్తమ ప్రతిభ కనబర్చిన కృష్ణలహరిని జిల్లా కలెక్టర్ వీపీ గౌతమ్ గురువారం శాలువా కప్పి సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా కృష్ణలహరి మాట్లాడుతూ సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ అవ్వడమే తన లక్ష్యమని తెలిపింది.

నామా గెలుపే లక్ష్యంగా పని చేయాలి

మాజీ మంత్రి పువ్వాడ, ఎమ్మెల్సీ తాతా మధు

మాట్లాడుతున్న మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్

ఖమ్మం, మే 3 : ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి, ఖమ్మం ఎంపీ నామా నాగేశ్వరరావు గెలుపే లక్ష్యంగా బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు కృషిచేయాలని మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, ఎమ్మెల్సీ, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తాతా మధుసూదన్ పిలుపునిచ్చారు. శుక్రవారం నగరంలోని పువ్వాడ నివాసంలో ఏర్పాటు చేసిన రఘునాథపాలెం మండల ముఖ్యనాయకుల సమావేశంలో వారు మాట్లాడారు. బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రంలో ప్రజలకు అందించిన సంక్షేమాన్ని ప్రతి గడపకు వెళ్లి వివరించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు చేయకపోవడంతో నాలుగు నెలల్లోనే ఆ ప్రభుత్వంపై ప్రజలు విశ్వాసం కోల్పోయారన్నారు. సమావేశంలో పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నీట్ పరీక్ష రాయనున్న అకాడమీ అధ్యాపకులు

ఖమ్మం ఎడ్యుకేషన్, మే 3 : వైద్య విద్యనభ్యసించేందుకు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ఈ నెల 5వ తేదీన నిర్వహించే నీట్ పరీక్షకు నగరంలోని డాక్టర్స్ మెడికల్ అకాడమీ అధ్యాపకులు హాజరుకానున్నారు. ఏజ్ లిమిట్ తొలగించడం ద్వారా అధ్యాపకులకు రాసే అవకాశం కలగడంతో రాయల సతీశ్‌బాబు, ఈగా భరణికుమార్, అన్వేష్, ఉదయ్‌కుమార్ పరీక్ష రాయనున్నారు. ఒకే సంస్థ నుంచి నాలుగు సబ్జెక్టుకు సంబంధించిన అధ్యాపకులు నీట్ పరీక్షకు హాజరుకావడం దేశంలోనే తొలిసారి అని సంస్థ డైరెక్టర్లు సతీశ్, భరణి శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

కరాటే శిక్షణ తరగతులు ప్రారంభం

వైరాటౌన్, మే 3: భద్రాద్రి మార్షల్ ఆర్ట్స్ అండ్ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉచిత కరాటే శిక్షణ తరగతులను వైరా ఎస్సై భాగ్యరాజ్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ఈ అవకాశాన్ని పట్టణ ప్రాంత ప్రజలు, బాలబాలికలు, విద్యార్థులందరూ వినియోగించుకోవాలని కోరారు. కరాటే మాస్టర్ రఘుని ఎస్సై అభినందించారు. భద్రాచలం తెలంగాణ సీనియర్ కరాటే మాస్టర్ జీ శేఖర్, వైరా పట్టణ కరాటే ఇన్‌స్టిట్యూట్ జీ రఘు పాల్గొన్నారు.

'రిజిస్ట్రేషన్ భూమిని ఆక్రమించేందుకు కుట్ర'

ఖమ్మం సిటీ, మే 3 : తమకు చెందిన రిజిస్ట్రేషన్ భూమిని కొందరు కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నారని బాధితుడు వాసిరెడ్డి శ్రీనివాసరావు ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం ఖమ్మం ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ తన తండ్రి వాసిరెడ్డి నాగేశ్వరరావు 1997లో ఓబుల్‌రెడ్డి దగ్గర రెండెకరాలు కొనుగోలు చేశారన్నారు. సదరు భూమిని రిజిస్ట్రేషన్ కూడా చేయించుకున్నారని తెలిపారు. కానీ ఓబుల్‌రెడ్డి వారసులు మిగిలిన భూమిని ప్లాట్లుగా చేసి విక్రయించే క్రమంలో తమను ఇబ్బంది పెడుతున్నారని తెలిపారు. ఆక్రమణదారుల నుంచి తమకు ప్రాణహాని ఉందని, ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో మీగడ వెంకటకృష్ణ, ముళ్ల కిషోర్ పాల్గొన్నారు.

మన్నె క్రిశాంక్‌ను అరెస్ట్ అప్రజాస్వామికం

కారేపల్లి, మే 3: బీఆర్ఎస్ సోషల్ మీడియా ఇన్‌చార్జి మన్నె క్రిషాంక్ అరెస్ట్ అప్రజాస్వామికమని తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమకారుడు జూపల్లి రాము అన్నారు. శుక్రవారం కారేపల్లిలో ఆయన విలేకరులతో మాట్లాడారు. కళ్ల ముందు జరుగుతున్న దారుణాలను ప్రశ్నిస్తే అక్రమ కేసులు పెట్టి అరెస్ట్ చేయడం సరికాదన్నారు.

నీట్ కేంద్రాల పరిశీలన

ఖమ్మం ఎడ్యుకేషన్, మే 3 : నీట్ పరీక్ష నిర్వహించే కేంద్రాలను శుక్రవారం జిల్లా కోఆర్డినేటర్ రామసహాయం పార్వతిరెడ్డి పరిశీలించారు. అనంతరం సెంటర్ సూపరిండెంట్లతో సమావేశం నిర్వహించారు. పరీక్షను పకడ్బందీగా నిర్వహించేందుకు అవసరమైన సూచనలు చేశారు.

'రెడ్‌క్రాస్' ఆధ్వర్యంలో వైద్యశిబిరం

బోనకల్లు, మే 3: మండలంలోని చొప్పకట్లపాలెంలో ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఖమ్మం శాఖ చైర్మన్ డాక్టర్ వెలిగేటి చంద్రమోహన్ ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో 60 ఏళ్లు పైబడిన వారికి వైద్యాధికారులు హరినాథబాబు, నరసింహారావు వైద్యపరీక్షలు చేశారు. అవసరమైన వారికి మందులు అందజేశారు. రెడ్‌క్రాస్ సొసైటీ బాధ్యులు ఆర్.రవీందర్‌రావు, సూర్యప్రకాశ్‌రావు, సాదినేని జనార్దన్‌రావు, ఎన్.శ్రీనివాసరావు, జాన్‌పుల్లయ్య పాల్గొన్నారు.

ఓఆర్ఎస్ కార్నర్ ప్రారంభం

పెనుబల్లి, మే 3: మండలంలోని వీఎం బంజర బస్టాండ్ ఆవరణలో ఓఆర్ఎస్ కార్నర్‌ను లంకాసాగర్ పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ కిరణ్‌కుమార్ ప్రారంభించారు. ఎండతీవ్రత ఎక్కువగా ఉన్నందున ప్రజలు జాగ్రత్తగా ఉండాలన్నారు. వైద్యసిబ్బంది సీహెచ్‌వో కళావతి, హెచ్ఎస్ ప్రకాశ్‌రావు, నాగేశ్వరరావు, పొట్టెమ్మ, ఆరోగ్య కార్యకర్త మంగతాయమ్మ, ఆశ కార్యకర్త రాణి పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds
CHANGE OF NAME
* I, **MOKARAM JAVEED,** M/o. **GOUSIA SULTANA** CHANGED MY NAME AS **MOHAMMAD MOKARAM JAVEED,** M/o. **ROKHSANA BEGUM,** R/O. 4-45/1A, LAXMIDEVIPALLI VILLAGE & MANDAL, BHADRADRI KOTHAGUDEM DIST.
KMM-
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మధిరలో కోర్టు భవనాన్ని నిర్మించాలని వినతి

మధిర, మే 3: మధిరకు నూతనంగా మంజూరైన కోర్టు భవనాన్ని నిర్మించాలని మధిర బార్ అసోసియేషన్ బాధ్యులు కోరారు. ఈ మేరకు శుక్రవారం ఖమ్మంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి జీ.రాజగోపాల్‌ను కలిసి విన్నవించారు. ప్రస్తుతం వేరే భవనంలో కోర్టు కార్యకలాపాలు కొనసాగుతున్నాయన్నారు. పాత భవన స్థలంలో కొత్త భవనం మంజూరైనందున త్వరితగతిన పనులు ప్రారంభమయ్యేలా చొరవ తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా జిల్లా జడ్జిని పూలమాలలతో సత్కరించారు. బార్ అసోసియేషన్ బాధ్యుడు జే.రమేశ్, న్యాయవ్యాదులు నంబూరి జనార్దన్, కట్టా పూర్ణచందర్‌రావు పాల్గొన్నారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

'కారు' గుర్తుకు ఓటేయాలి.. 'నామా'ను గెలిపించాలి

పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న బీఆర్ఎస్ శ్రేణులు

చింతకాని, మే 3: ఈ నెల 13న జరుగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో ఖమ్మం స్థానం నుంచి బీఆర్ఎస్ తరపున పోటీ చేస్తున్న నామా నాగేశ్వరరావును గెలిపించాలని జడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజు, టీఎస్ సీడ్స్ మాజీ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు పిలుపునిచ్చారు. ఇందుకోసం కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. చింతకాని గ్రామంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పెంట్యాల పుల్లయ్య అధ్యక్షతన శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. అబద్ధపు మాటలు, అలవిగాని హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్.. వాటిని అమలుచేయలేక కేవలం వంద రోజుల్లోనే చేతులెత్తేసిందని విమర్శించారు. బీఆర్ఎస్ నాయకులు బొడ్డు వెంకట్రామారావు, మంకెన రమేశ్, వేముల నర్సయ్య, గడ్డం శ్రీనివాసరావు, పఠాన్ షబ్బీర్‌ఖాన్, జలగబోయిన కృష్ణ, పోనుగోటి రత్నాకర్ తదితరులు పాల్గొన్నారు.

వైరారూరల్: సిరిపురంలో ప్రచారం

ఎర్రుపాలెం :భీమవరం గ్రామంలో ప్రచారం

నామా గెలుపుకోసం పనిచేయాలి

మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య

సత్తుపల్లి టౌన్, మే 3: ఖమ్మం బీఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి నామా నాగేశ్వరరావు విజయం కోసం నాయకులు, కార్యకర్తలు పనిచేయాలని మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య పిలుపునిచ్చారు. శుక్రవారం మండలంలోని కాకర్లపల్లిలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించాలని, నమూనా బ్యాలెట్లు ఓటర్లకు అందించి ఓట్లు అభ్యర్థించాలని సండ్ర నాయకులకు సూచించారు. నామా గెలుపే లక్ష్యంగా పనిచేసి బీఆర్ఎస్ సత్తా చాటాలన్నారు. సమావేశంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం

వైరారూరల్, మే 3: ఖమ్మం బీఆర్ఎస్ అభ్యర్థి నామ నాగేశ్వరరావు గెలుపును కాంక్షిస్తూ మండలంలోని కేజీ సిరిపురం గ్రామంలో శుక్రవారం బీఆర్ఎస్ నాయకుడు కామినేని శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం చేపట్టారు. బీఆర్ఎస్ ప్రభుత్వం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందాయని, నేటి కాంగ్రెస్ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం రైతులు అన్ని విధాలా నష్టపోయారని అన్నారు. నామా నాగేశ్వరరావు కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చింతకానిలో మాట్లాడుతున్న కొండబాల కోటేశ్వరరావు

మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య

మహాలక్ష్మి గుడిలో ప్రత్యేక పూజలు

వైరాటౌన్, మే 3: పట్టణంలోని మహాలక్ష్మి గుడిలో ఖమ్మం బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి నామా నాగేశ్వరరావు విజయాన్ని కాంక్షిస్తూ బీఆర్ఎస్ నాయకులు శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

'నామా' రోడ్‌షోను సక్సెస్ చేయండి

ఎర్రుపాలెం, మే 3: మండలంలోని బనిగండ్లపాడులో ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి నామా నాగేశ్వరరావు గెలుపు కోరుతూ శనివారం నిర్వహించనున్న రోడ్‌షోను విజయవంతం చేయాలని ఆ పార్టీ మండల అధ్యక్షుడు పంబి సాంబశివరావు, కార్యదర్శి యన్నం శ్రీనివాసరెడ్డి కోరారు. ఈ రోడ్‌షోలో బీఆర్ఎస్ అభ్యర్థి నామా నాగేశ్వరరావు, రాజ్యసభ సభ్యులు బండి పార్థసారథిరెడ్డి, వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీ తాతా మధు, మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, టీఎస్ సీడ్స్ మాజీ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు, జడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజు తదితరులు పాల్గొననున్నట్లు వివరించారు. పార్టీ శ్రేణులు ఈ కార్యక్రమాన్ని సక్సెస్ చేయాలని కోరారు. అదేవిధంగా మండలంలోని పలు గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈ పార్లమెంటు ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటు వేసి నామాను అత్యధిక ఓట్ల మెజార్టీని అందించాలని కోరారు. బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు చావా రామకృష్ణ, పంబి సాంబశివరావు, శీలం కవిత, యన్నం శ్రీనివాసరెడ్డి, రామకోటేశ్వరరావు, కృష్ణారావు, సత్యనారాయణ రెడ్డి, నారాయణరెడ్డి, కిశోర్‌బాబు, నాగేశ్వరరావు, పవన్, కాళేశ్వరరావు, భాస్కర్, సుబ్బయ్య పాల్గొన్నారు.

సరిహద్దు చెక్‌పోస్టు తనిఖీ

బోనకల్లు, మే 3 : పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా తెలంగాణ, ఆంధ్రా సరిహద్దు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన చెక్‌పోస్టును ఎన్నికల సాధారణ పరిశీలకుడు డాక్టర్ సంజయ్ జీ కోల్టే శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా చెక్‌పోస్టు వద్ద రికార్డులను పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం మండలంలోని చిరునోముల, చొప్పకట్లపాలెం, ముష్టికుంట్ల గ్రామాల్లో పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఓటర్లకు ఎలాంటి సౌకర్యాలు కల్పిస్తున్నారో వివరాలు అడిగి తెలుసుకున్నారు. తహసీల్దార్ పున్నంచందర్, ఎంపీడీవో రాజు, ఎంపీవో కోటేశ్వరశాస్త్రి, ఆర్ఐ లక్ష్మణరావు, పంచాయతీ సెక్రటరీ పాల్గొన్నారు.

చెక్‌పోస్టులో రికార్డులు పరిశీలిస్తున్న ఎన్నికల పరిశీలకుడు కోల్టే

నిఘా వ్యవస్థ మరింత పటిష్టం : సీపీ సునీల్‌దత్

మామిళ్లగూడెం, మే 3 : నేరాల నియంత్రణకు పోలీస్ పెట్రోలింగ్, నిఘా వ్యవస్థను మరింత పటిష్ట పరిచినట్లు పోలీస్ కమిషనర్ సునీల్‌దత్ సూచించారు. శుక్రవారం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో వైరా డివిజన్ పోలీస్ అధికారులతో జరిగిన నేర సమీక్ష సమావేశంలో పోలీస్‌స్టేషన్ల వారీగా నమోదైన గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసుల్లో చేసిన దర్యాప్తు, విచారణ స్థితిగతులు, పెండింగ్ కేసుల పురోగతిపై పోలీస్ కమిషనర్ సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ బాధితులకు న్యాయం జరగాలంటే కేసుల దర్యాప్తులో క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్ ఉండాలని, నేరం జరిగాక ఘటనా స్థల పరిశీలన, సాక్ష్యాధారాలు సేకరణ, కేసు నమోదు, నిందితుల అరెస్టు, దర్యాప్తు, చార్జిషీటు దాఖలు, కోర్టు ట్రయిల్స్ వరకు ఎలాంటి చర్యలు తీసుకోవాలో ప్రణాళికబద్ధంగా ముందుకు వెళ్లాలని దిశానిర్దేశం చేశారు. సమావేశంలో వైరా ఏసీపీ రహెమాన్, సీసీఆర్బీ ఏసీపీ సాంబరాజు, సీఐలు సాగర్, మధు, ఎస్సైలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సీపీ సునీల్‌దత్

ఎన్నికల సిబ్బంది ఓటుహక్కు వినియోగించుకోవాలి

ఖమ్మం నగరపాలక సంస్థ కమిషనర్ ఆదర్శ్ సురభి

ఖమ్మం, మే 3 : ఎన్నికల విధులు నిర్వహించే ప్రతిఒక్క సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి, ఖమ్మం నగరపాలక సంస్థ కమిషనర్ ఆదర్శ్ సురభి అన్నారు. శుక్రవారం ఖమ్మం అసెంబ్లీ సెగ్మెంట్‌కు సంబంధించి ఖమ్మం నగర పాలక సంస్థ కార్యాలయంలో ఏర్పాటుచేసిన పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ కేంద్రంలో తన ఓటును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్య పరిరక్షణకు ఓటు ఎంతో విలువైనదని, ఓటుహక్కును అర్హులరందరూ కచ్చితంగా వినియోగించుకోవాలన్నారు. అక్కడ ఏర్పాటు చేసిన సెల్ఫీ పాయింట్‌లో ఆయన ఫొటో తీసుకున్నారు.

ఓటుహక్కు వినియోగించుకుంటున్న ఆదర్శ్ సురభి

కొనసాగుతున్న 'హోం ఓటింగ్'

కూసుమంచి/ మధిర/ చింతకాని, మే 3: పార్లమెంటు ఎన్నికల సందర్భంగా జిల్లా వ్యాప్తంగా హోం ఓటింగ్ కార్యక్రమం మొదలైంది. పోలింగ్ కేంద్రాలకు రాలేని 85 ఏళ్లు పైబడిన వృద్ధులు, నడవలేని స్థితిలో ఉన్న దివ్యాంగులకు కేంద్ర ఎన్నికల సంఘం హోం ఓటింగ్ అవకాశాన్ని కల్పించిన నేపథ్యంలో నియోజకవర్గ ఎన్నికల అధికారులు కూసుమంచి, మధిర మండలాల్లో శుక్రవారం హోం ఓటింగ్ కార్యక్రమాన్ని చేపట్టారు. ఇందులో భాగంగా కూసుమంచి మండలంలో 85 ఐదేళ్లు పైబడిన 26 మంది వృద్ధులు, నడవలేని, లేవలేని స్థితిలో ఉన్న 42 మంది దివ్యాంగులు తమ ఓటు హక్కును వినియోగించారు. ఈసీ మార్గదర్శకాల ప్రకారం పకడ్బందీ ఏర్పాట్లతో వచ్చిన నియోజకవర్గ ఎన్నికల అధికారులు హోం ఓటింగ్ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. కూసుమంచిలో సెక్టోరల్ అధికారి రత్నకుమారి, ఎంపీడీవో వేణుగోపాల్‌రెడ్డి, తహసీల్దార్ సురేశ్‌కుమార్, మధిరలో అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి జీ.గణేశ్ తహసీల్దార్ వెంకటేశ్వర్లు, సెక్టోరల్ అధికారి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు. చింతకాని మండలంలో జరిగిన హోం ఓటింగ్‌ను ఎంపీడీవో రామయ్య, తహసీల్దార్ రమేశ్ పర్యవేక్షించారు.

వైరాటౌన్, మే 3: వైరా నియోజకవర్గ కేంద్రంలో వికలాంగులు, వృద్ధులకు ఎన్నికల రిటర్నింగ్ అధికారి, అడిషనల్ కలెక్టర్ సత్యప్రసాద్ శుక్రవారం హోమ్ ఓటింగ్ ఏర్పాటు చేశారు. నియోజకవర్గంలోని ఐదు మండలాలకు ఏడు టీమ్‌లను సిద్ధం చేసి ఎన్నికల సామగ్రిని అధికారులు అందజేశారు. నియోజకవర్గవ్యాప్తంగా 295 మంది వృద్ధులు, వికలాంగులను గుర్తించినట్లు ఎన్నికల అధికారి పేర్కొన్నారు.

వైరాటౌన్ : కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఎన్నికల రిటర్నింగ్ అధికారి సత్యప్రసాద్

అదనపు ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటు

మామిళ్లగూడెం, మే 3 : ఖమ్మం నగర పరిధిలోని మమత రోడ్డులో ఉన్న సబ్ స్టేషన్ పరిధిలో పెరుగుతున్న విద్యుత్ వినియోగం నుంచి ప్రజలకు మరింత నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించేందుకు ఇప్పటికే ఉన్న 5 ఎంవీఏ పవర్ ట్రాన్స్‌ఫర్‌తోపాటు అదనంగా మరో 5 ఎంవీఏ పవర్ ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేశారు. మూడ్రోజులపాటు జరిగిన ఈ పనులు శుక్రవారం సాయంత్రం ముగియడంతో జిల్లా ఎస్ఈ సురేందర్ స్విచ్ ఆన్ చేసి సరఫరాను ప్రారంభించారు. దీంతో నగర పరిధిలోని మమత రోడ్డు, రాఘవయ్య నగర్, గొల్లగూడెం, చెరువు కట్టబజార్, రోటరీనగర్, శ్రీనగర్‌కాలనీ తదితర ప్రాంతాల్లో ఇక విద్యుత్ అంతరాయాలు ఉండవని వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ అందిస్తామని విద్యుత్‌శాఖ అధికారులు తెలిపారు. డీఈటీ బాబూరావు, ఖమ్మం డివిజన్ డీఈఈ రామారావు, ఎంఆర్‌టీ డీఈఈ భద్రూపవార్, ఏడీఈ రమేశ్ పాల్గొన్నారు.

రఘునాథపాలెంలో..

రఘునాథపాలెం, మే 3 : మండల కేంద్రం రఘునాథపాలెంలో రూ.4 లక్షల వ్యయంతో విద్యుత్‌